విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 148 | శుక్రవారం 2. 10. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం
- డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగింది
- బుధవారం ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం
- సగటున 17శాతం మేర తక్కువ వర్షపాతం నమోదు
- దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరవు పరిస్థితులు
- ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ అత్యవసర నివేదిక సిద్ధం చేస్తోంది
- కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సిద్ధం చేశాక.. త్వరలో కేబినెట్ సమావేశం
- ఎల్‌నినో పరిస్థితులపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం
- కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు
- తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- తొలిదశలో కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు రూ.650 కోట్లు మంజూరు



## ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం..

- తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోంది
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- "యాదాద్రి థర్మల్ ప్లాంట్ కోల్ లింకేజీకి సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం.
- సింగరేణిలో ఉన్న బొగ్గును వినియోగించుకునేలా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఎందుకు నిర్మించలేదో
- ఖైరతాబాద్‌లో గతంలో పొరపాటున ఓడిపోయాం.
- ఇప్పుడు భాజపా గెలుపు ఖాయం. భాజపా ఓటు చోరీ చేయదు..
- ప్రజల హృదయాలు మాత్రమే చోరీ చేస్తుంది.
- దేశ రాజకీయాల్లో మార్పు వస్తుందని రాహుల్‌గాంధీ చెబుతున్నారు.
- ప్రతిపక్ష నేత పదవి వేరొకరికి ఇస్తారేమో. దేశంలో మార్పు ప్రజల చేతుల్లో ఉంటుంది..
- 'సర్' విషయంలో హైదరాబాద్‌లో ఏం తప్పు జరిగిందో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.
- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నుంచి 8 మంది ఎంపీలు ఎలా గెలిచారు?
- శివుడు, రాముడి గురించి సీఎం బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారు.

ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.

- ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది.
- ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర ఆ పార్టీది.
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం మాట్లాడారు.



హైదరాబాద్ తెలంగాణ వాణి)
తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "యాదాద్రి థర్మల్ ప్లాంట్ కోల్ లింకేజీకి సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. సింగరేణిలో ఉన్న బొగ్గును వినియోగించుకునేలా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఎందుకు నిర్మించలేదో సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలి. ఖైరతాబాద్‌లో గతంలో పొరపాటున ఓడిపోయాం.

## మాకు అధికారమిస్తే... డ్రగ్స్ రహితంగా పంజాబ్

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ
- 'నషా ముక్త్ పంజాబ్' లక్ష్యంగా.. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడతాం
- పంజాబ్‌లో పర్యటించిన ఆయన ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం మత్తు పదార్థాలను రాష్ట్రంలో స్వేచ్ఛగా విక్రయించే వీలు కల్పించింది
- ఈశాన్య రాష్ట్రాలతోపాటు, కశ్మీర్‌లోనూ నక్సలిజం, టెర్రరిజాన్ని నిర్మూలించాం
- ఒక్క అవకాశమిస్తే..పంజాబ్‌నూ మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మారుస్తాం



జలంధర్: భారతీయ జనతా పార్టీ(భాజపా)కు ఒక్క అవకాశం ఇస్తే.. 2029 డిసెంబరు 31 నాటికి పంజాబ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీనిచ్చారు. 'నషా ముక్త్ పంజాబ్' లక్ష్యంగా.. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడతామని ప్రకటించారు. బుధవారం పంజాబ్‌లో పర్యటించిన ఆయన ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం మత్తు పదార్థాలను రాష్ట్రంలో స్వేచ్ఛగా విక్రయించే వీలు కల్పించిందని దుయ్యబట్టారు. పంజాబ్ యాత్ర'లో అమిత్ షా వెల్లడించారు.

## దశల వారీగా 33 జిల్లాల్లో వృద్ధాశ్రమాలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)
నిరాశ్రయులైన వృద్ధుల కోసం 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనున్నట్టు.. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రకటించారు. వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి జిల్లాలోనూ ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని తెలిపారు. వృద్ధులకు ఆర్థిక భారం కాకుండా ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్యం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు చేయూత పింఛన్లు అందుతున్నాయని తెలిపారు.వారి శారీరక, మానసిక ఆరోగ్యం కోసం 30 డే కేర్ కేంద్రాల్లో ఉచితంగా పౌష్టికాహారం, వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కోసం 1,700 మందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. అత్యవసర సహాయం కోసం 14567 (ఎల్డర్ లైన్) సేవలందిస్తోందన్నారు. భరణం, ఆస్తి వివాదాలకు సంబంధించిన ట్రిబ్యునల్ కేసులను సులభతరం చేసి, పెద్ద సంఖ్యలో వాటిని పరిష్కరిస్తున్నట్టు వెల్లడించారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి కొండంత భరోసానిస్తాయని స్పష్టం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వివిధ సంస్థలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆయన అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కొందరు వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఆస్తులపై విచారణకు సిద్ధమా?

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- తాతల కాలం నుంచి మా ఆస్తులు, మీ ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా?
- సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్ చేశారు.
- తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.



- "నా బండారం బయటపెడతానని రేవంత్‌రెడ్డి నిన్న సిరిసిల్ల వెళ్లారు.
- శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్టు కాంగ్రెస్ నేతలు వెళ్లారు.
- అంతమంది పోలీసులు ఎందుకు.. అరెస్టులు ఎందుకు?
- సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరు.
- మా తాతకు వందల ఎకరాలు ఉండేవి.
- కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు.
- అమెరికాలో ఆరేళ్లు ఉద్యోగం చేశాను.. ఎంతో కొంత సంపాదించా.
- ఆ డబ్బులతో 2006లో ఒక హోటల్ పెట్టాను.
- నాడు ఒక హోటల్ పెడితే.. ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయి.
- నేను రాజకీయాల్లో లేకపోయుంటే.. పది హోటళ్లు చేసేవాడిని.
- నా హోటళ్లకు రేవంత్‌రెడ్డి నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారు.
- అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారు.
- బాత్‌రూమ్‌లు కడుక్కుంటే తప్పా? నేను అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే..
- నిన్న రేవంత్‌రెడ్డి చెప్పారు. మా నాన్న చదివించారు..
- చదువుకున్నా.. రేవంత్‌రెడ్డికి చదువు రాలేదు.
- ఎవరైనా డిగ్రీ మూడేళ్లు చదువుతారు..
- రేవంత్‌రెడ్డి 8 ఏళ్లు చదివారు" అని కేటీఆర్ ఎద్దేవా

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్

- అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశం
- అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ పిటిషన్
- దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు.



- అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.
- ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరపు న్యాయవాది వాదనలు
- గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశం

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు: సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని, 54 లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని వెల్లడించారు.

"ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మందికి నోటీసులు ఇచ్చాం. నోటీసులు అందుకున్న వారిలో 20శాతం మంది సమాధానాలు ఇచ్చారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకే బీఎల్‌వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పనిలేదు.. ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుంది. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు" అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.



## ఎల్‌నినో ప్రభావం.. ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే: వాతావరణశాఖ

హైదరాబాద్ తెలంగాణ వాణి)
శీతాకాలం ఔట్ లుక్‌ను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. వర్షాకాలం ముగిసి నేటి నుంచి శీతాకాలం ప్రారంభమైనట్లు తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువగానే ఉంటుందని పేర్కొంది. అక్టోబర్‌లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. అక్టోబర్ నుంచి డిసెంబర్ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని పేర్కొంది. దేశవ్యాప్తంగా అక్టోబర్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే వీలుందని తెలిపింది. తెలంగాణలో ఈ సీజన్‌లో 18 శాతం లోటు వర్షపాతం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. అత్యధిక లోటు వర్షపాతం జాబితాలో నల్గొండ, నిర్మల్, జోగులాంబ గద్వాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు ఉన్నట్లు పేర్కొంది.



## ఫారం-6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయో చెప్పండి

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- "టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో ఈ మార్పులు చేయించింది ఎవరు?
- టీసీఎస్‌లో దీనికి ఆమోదం తెలిపింది ఎవరు?
- ఆ సంస్థపై ఏమైనా ఒత్తిడి తెచ్చారా?"

అని ఆయన ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం



**కొత్తగూడెం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**



పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు డి. వెంకటేశ్వరరావును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఘనంగా సన్మానించారు. పాల్వంచ మండలం ఎర్రగుంట ఎంపీయూపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసిన వెంకటేశ్వరరావు సేవలను గుర్తించి ఈ సన్మానం చేశారు. 2015లో కేవలం 35 మంది విద్యార్థులతో మూసివేత దశలో ఉన్న ఎర్రగుంట పాఠశాలకు వెంకటేశ్వరరావు వచ్చిన అనంతరం గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధికి కృషి చేశారు. బతుకమ్మ, సంక్రాంతి, వార్షికోత్సవాలు వంటి కార్యక్రమాలతో ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి విద్య ప్రాధాన్యతను వివరించారు. ఫలితంగా పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగడంతోపాటు ఇంగ్లిష్ మీడియం, ఉన్నత తరగతులు అందుబాటులోకి వచ్చాయి. దాతల సహకారంతో కోటి రూపాయలకు పైగా విలువైన మౌలిక వసతులు సమకూరగా, డిజిటల్ బోధన, ఆధునిక బోధనా పరికరాలతో పాఠశాల అభివృద్ధి చెందింది. పాఠశాలపై పలు పత్రికల్లో వచ్చిన కథనాలను గుర్తించిన స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో టీజీ పీఆర్‌టీయూ ఫౌండర్ హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య, ఓం ప్రకాష్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సేవలకు గూడెల్లి యాకయ్యకు ఘన సన్మానం



**కొత్తగూడెం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**

వయోవృద్ధుల సంక్షేమానికి గత 20 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్న విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత గూడెల్లి యాకయ్యను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మాతా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ సన్మానాలు, పురస్కారాల కోసం తాను సేవా కార్యక్రమాలు నిర్వహించడం లేదని తెలిపారు. నిరాదరణకు గురైన వయోవృద్ధులకు అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడమే తన లక్ష్యమన్నారు. తన సేవలను గుర్తించి అందిస్తున్న సత్కారాలు మరింత బాధ్యతగా సేవలు కొనసాగించేందుకు ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. వయోవృద్ధులకు గౌరవప్రదమైన జీవనం అందించడం, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని యాకయ్య అన్నారు.

## శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు**



**పాల్వంచ, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**

అక్టోబర్ 11 నుంచి నిర్వహించే శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో ప్రశాంతంగా జరుపుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు సూచించారు. నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా పాల్వంచలోని శివనగర్, భజన మందిరం రామాలయం వద్ద నిర్వహించిన కర్ర పూజల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజిస్తే ప్రజలకు శుభం కలుగుతుందని కొత్వాల అన్నారు. కార్యక్రమంలో వైద్యులు కిరణ్, దేవరకట్ల శంకర్‌రావు, దేవరకట్ల విజయలక్ష్మి, కార్పొరేటర్ సీరపు సుగుణ, నిర్వాహకులు సంతోష్‌రెడ్డి (బబ్లూ), చింతా నాగరాజు, ధన్‌రాజ్, కేశబోయిన కోటేశ్వరరావు, చిప్పా పెద్దసత్యం, చిప్పా చిన్నసత్యం, గణేష్, బాలకృష్ణ, సాయికృష్ణ, చిప్పా పవన్‌కళ్యాణ్, చిప్పా భార్గవ్, చిప్పా జంపన్న, యండి. యూనస్, బాబా, ఫయాజ్, చిలకా రాహుల్, వేణు, మనీశ్వరరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

**బి.నరసింగరావు కు గౌరవ డాక్టరేట్**

ప్రముఖ సినిమా దర్శకులు,నిర్మాత,నటులు, సంగీత దర్శకులు, చిత్రకారులు, కవి, రచయిత బి.నరసింగరావు గారు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఒపెన్ యూనివర్సిటీ నుండి ఈ నెల ఏడవ తేదీన యూనివర్సిటీ లో జరగనున్న ఒక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకోబోతున్న సందర్భం చాలా సంతోషాన్ని కలిగించింది.1970-71 ప్రాంతంలోనే తాను నిర్వహించిన ఆర్ట్ లవర్ సంస్థ ద్వారా ప్రజాయుద్ధనౌక గద్దర్ ను ప్రజాసాంస్కృతి కోద్యమం వైపు నడిపించిన బి.నరసింగరావు జననాట్యమండలి ప్రజా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపనలోను ఉన్నారు.కొంతకాలానికి ఆయన దృష్టి సినిమారంగం వైపు మళ్ళింది.ఆయన నిర్మించి,దర్శకత్వం వహించి,నటించిన సినిమాలు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వం నుండి నంది అవార్డులను,కేంద్రప్రభుత్వం నుండి జాతీయ అవార్డులను మాత్రమే కాదు అనేక

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రపంచ సినిమా ప్రముఖుల చేత ప్రశంసలు పొందటం తో పాటు అనేక అవార్డులను పొందాయి.

ప్రపంచ చలన చిత్ర వేదికల పై తెలుగు పతాకాన్ని ఎగురవేసిన తెలంగాణ సినిమా ప్రముఖులు బి.నరసింగరావు...

ఆయన నిర్మించి,నటించి,దర్శకత్వం వహించిన సినిమాలు ఈ విధంగా ఉన్నాయి.

మాభూమి(1979),రంగులకల(1983), ది కార్నివాల్(డాక్యుమెంటరీ 1984), ది.సిటీ(డాక్యుమెంటరీ 1985),మావూరు(డాక్యుమెంటరీ 1987), దాసి (1988),మట్టి మనుషులు(1990),హరివిల్లు(2003)...

1984 ప్రాంతంలో ఫిల్మ్ సొసైటీ ఉద్యమంలో భాగంగా నా సహ విద్యార్థి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు నరెడ్ల శ్రీనివాస్ ద్వారా బి.నరసింగరావు గారితో పరిచయం ఏర్పడింది.ఫలితంగా హుజూరాబాద్



ఫిల్మ్ సొసైటి ప్రథమ వార్షికోత్సవం(1984) సందర్భంగా నరసింగరావు గారి సినిమా యూనిట్ ను హుజూరాబాద్ కు ఆహ్వానించి పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ లో సభను నిర్వహించడం జరిగింది.బి.నరసింగరావు గారితో పాటు సినిమా హీరో సాయి చంద్,కవి దేవీప్రియ, రచయిత ప్రాణ్

రావు తదితరులు ఆ సభలో మాట్లాడారు.అప్పటి నుండి బి.నరసింగరావు గారితో ఏర్పడిన ఆత్మీయ అను బంధం ఇప్పటికీ అంతే ఆత్మీయంగా కొనసాగుతుంది.

మా భూమి,మట్టిమానుషులు సినిమాల పై నేను రాసిన సమీక్షలు గతంలో ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించబడ్డాయి.అలాగే బలగం సినిమా పై నేను రాసిన సమీక్ష బి.నరసింగారావు గారి ప్రశంసలు అందుకోవడం మరిచిపోలేనిది...

ప్రజాయుద్ధనౌక గద్దర్ అమరత్వం పొందిన తర్వాత మొట్టమొదటి సంస్మరణ సభ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది.అనాటి సభకు బి.నరసింగరావు గారు ముఖ్యఅథితి.ప్రముఖ సాహితీవేత్త వెల్చాల కొండల్ రావు గారి ఆధ్వర్యంలో జరిగిన సభకు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్ రావు గారు అధ్యక్షత వహించారు.నేను కూడా ఆ సభకు వెళ్ళాను.సభ అనంతరం నరసింగరావు గారితో కలిసి ఆయన కారులో ప్రయాణం చేసే అవకాశం లభించింది.ప్రయాణంలోను,అలాగే మార్గ మధ్యలో ఒక హోటల్ లో ఇద్దరం కలిసి కాఫీ తాగుతున్నప్పుడు కూడా "ప్రజా కళలు - సినిమాలు" అన్న అంశంపై ఆయన నుండి అనేక విషయాలను తెలుసుకున్నాను.

హుజూరాబాద్ జనసాహితి ప్రజాయుద్ధనౌక గద్దర్ సంస్మరణ ప్రత్యేక సంచికను ప్రచురించినప్పుడు బి.నరసింగరావు అందించిన సహాకారం మరిచిపోలేను.ఆ ప్రత్యేక సంచిక ను ఆయనకు ఆయన ఇంటికి వెళ్ళి అందించాను.ఆ సందర్భంగా ఆయనతో రెండు గంటలపాటు జరిపిన ఇష్టాగోష్టి ఇంటర్వ్యూ ను రికార్డ్ చేశాను. ఈ ఇంటర్వ్యూ ను ఒక ప్రముఖ వెబ్ సైట్ మ్యాగజైన్ ప్రచురించింది కూడా...

ఇదే రోజు బి.నరసింగరావు గారితో కలిసి గద్దర్ ఇంటికి వెళ్ళి జనసాహితి ప్రచురించిన సంచికలను గద్దర్ సహచరి విమల,కుమారుడు సూర్య కిరణ్ లకు అందించిన సందర్భం గుర్తుకు వచ్చింది.అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో బి.నరసింగరావు గారు నన్ను ఆయన కారులో మా ఇంటివద్ద దించి,మా కుటుంబ సభ్యులతో మాట్లాడిన సందర్భం కూడా మరువలేనిది...

బి.నరసింగరావు గారి రెండు సినిమాలపై నేను గతంలో రాసిన సమీక్షలను రేపు,ఎల్లుండి ఒకదాని తర్వాత ఒకటి పోస్ట్ చేస్తాను.

అవార్డ్ తీసుకునే రోజున ఆయనతో నేను జరిపిన ఇంటర్వ్యూ ను పోస్ట్ చేస్తాను...

లిడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒపెన్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ ను అందుకోబోతున్న సుప్రసిద్ధ సినీదర్శకులు బి.నరసింగరావు గారికి హార్ధిక శు భాకాక్షలు

**వ్యాసకర్త**
**ఆవునూరి సమ్మయ్య.**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్.**

# లక్ష్యాల సాధనలో కొత్తగూడెం ఏరియా

**బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లో పురోగతి..**

**కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం : జీఎం వెంకటరమణ**

**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియా 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాల దిశగా పురోగతి సాధిస్తోందని ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ తెలిపారు. రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏరియా పనితీరు, భవిష్యత్ ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.కొత్తగూడెం ఏరియాకు ఈ ఏడాది 22.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ఉందన్నారు. పీవీకే-5 ఇంక్లైన్‌కు 2.50 లక్షల టన్నులు, వీకేసీఎం ఓపెన్‌కాస్ట్‌కు 20 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. పీవీకే-5లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 1.26 లక్షల టన్నుల లక్ష్యానికి 1.06 లక్షల టన్నులు సాధించి 84 శాతం పురోగతి సాధించిందన్నారు. వీకేసీఎంలో 4 లక్షల టన్నుల లక్ష్యానికి ఇప్పటికే 1.62 లక్షల టన్నులు సాధించి 41 శాతం ప్రగతి నమోదు చేశామని చెప్పారు. ఏరియా మొత్తంగా 5.26 లక్షల టన్నుల లక్ష్యానికి 2.68 లక్షల టన్నులు సాధించి 51 శాతం పురోగతిలో ఉన్నట్లు జీఎం వెల్లడించారు. బొగ్గు డిస్పాచ్‌లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని, ఇప్పటివరకు 30.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున 4.8 రేక్‌ల ద్వారా బొగ్గు రవాణా జరుగుతుండగా, త్వరలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ రేక్‌లకు పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.కార్మిక సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జీఎం తెలిపారు. గత నాలుగైదేళ్లలో 916 కారుణ్య నియామక దరఖాస్తుల్లో 753 మందికి ఉద్యోగాలు కల్పించామని, క్వార్టర్ల కేటాయింపు, పదోన్నతులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రుద్రంపూర్, గౌతంపూర్‌లో శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్ల కేటాయింపునకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వద్ద నిర్మిస్తున్న 210 క్వార్టర్లను త్వరలో కార్మికులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైన్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్మికుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడా పోటీలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారువీకేసీఎం విస్తరణకు సంబంధించి స్టేజ్-2 అనుమతులు త్వరలో వస్తాయని ఆశిస్తున్నామని జీఎం తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే 649 హెక్టార్ల అటవీ భూమిలో మైనింగ్ విస్తరణ పనులు చేపడతామన్నారు. కొత్త వీకేసీహెచ్‌పీ నిర్మాణ టెండర్లు చివరి దశలో ఉన్నాయని, ఎన్‌హెచ్-30 డైవర్షన్‌కు 7 కిలోమీటర్ల నూతన అలైన్‌మెంట్ ఖరారైందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కొత్తగూడెం ఏరియా 6.3 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో సింగరేణిలో కీలక బొగ్గు ఉత్పత్తి కేంద్రంగా ఎదుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్‌ఓ టు జీఎం గోవిందరావు, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, ఐఈడీ యోహాన్, ఆర్‌సీహెచ్‌పీ లింగ, సివిల్ విభాగం సుమంత్, పర్సనల్ విభాగం తిరుపతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి లాభాలు ప్రకటించి 40 శాతం బోనస్ ఇవ్వాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**

సింగరేణి సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లాభాలను వెంటనే ప్రకటించి, నికర లాభాల నుంచి శాశ్వత కార్మికులకు 40 శాతం బోనస్ ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం బోనస్ చెల్లించాలని కోరారు. గురువారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కాపు కృష్ణ అధ్యక్షతన జరిగిన కొత్తగూడెం రీజియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు దాటినా లాభాలను ప్రకటించకపోవడంపై కార్మికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. సుమారు 40 వేల మంది గని కార్మికులు, 35 వేల మంది కాంట్రాక్టు కార్మికుల శ్రమతో సంస్థకు లాభాలు వస్తున్నందున బోనస్‌లో కాంట్రాక్టు కార్మికులకు కూడా వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గండూరి సంజీవరావు, ఎన్. సంజీవ్, జి. నాగేష్, మోత్కూరి మల్లికార్జున్‌రావు, డి. ప్రసాద్, బయ్యా వరప్రసాద్, రావూరి ఉపేందర్‌రావు, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## గని, రఘురామ్‌రెడ్డికి ఏఎస్సైలుగా పదోన్నతి

**పాల్వంచ డీఎస్పీ సతీష్ అభినందనలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**

పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గని, రఘురామ్‌రెడ్డిలు ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా పోలీసు శాఖలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ఏఎస్సైలుగా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లోనూ నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ బాధితులకు సేవలందించాలని సూచించారు.

## నిత్య సీ ఫూడ్ షాప్ ప్రారంభించిన

### -మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట:సెప్టెంబర్ 1(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నర్సంపేట మున్సిపల్ పరిధిలోని ద్వారకపేట రోడ్డులో ఉప్పుల రాఫా నూతనంగా ఏర్పాటు చేసుకున్న నూతన నిత్య సీ ఫూడ్ షాపును ప్రారంభించడానికి ముఖ్య అధితిగా విచ్చేసి షాప్ ను ప్రారంభించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఈ కార్యక్రమంలో మేరుగు కిరణ్, కిసరి రాజీవ్, కాట అఖిల్, గోక వేద ప్రకాష్, పొలాబోయిన ప్రణయ్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్యవంతమైన తరానికి అంగన్‌వాడి బాట



**హుజూర్‌నగర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందాపురం అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ చిలకబత్తిని శాంత ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ఉదయభాను, 9వ వార్డు కౌన్సిలర్ ధనమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిరపమ్మ, జీవమ్మ, శాంతరాజ్యం, ఆశా కార్యకర్తలు జ్యోతి, సావిత్రి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఆయిల్‌పామ్ గెలల కోత షురూ

### తొలి దిగుబడులతో రైతుల్లో హర్షం.. టన్నుకు రూ.24,025 మద్దతు ధర



**తిమ్మాపూర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి**
) వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉద్యానశాఖ ప్రోత్సాహంతో తిమ్మాపూర్ మండలంలో చేపట్టిన ఆయిల్‌పామ్ సాగు సత్ఫలితాలనిస్తోంది. మూడేళ్ల క్రితం నాటిన మొక్కలు కాపుకొచ్చి తొలి దిగుబడులు అందిస్తున్నాయి. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయిల్‌పామ్ గెలల కోతను ప్రారంభించారు. ప్రస్తుతం మండలంలో సుమారు 250 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతుండగా, టన్ను గెలలకు రూ.24,025 మద్దతు ధర లభిస్తోందని ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రోహిత్ తెలిపారు. స్థానికంగానే కొనుగోళ్లు చేపట్టడంతో రవాణా ఖర్చులు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. మొక్కలకు 90 శాతం వరకు, డ్రిప్ పరికరాలకు 70--90 శాతం వరకు రాయితీతో పాటు తోటల నిర్వహణకు ఎకరానికి ఏటా రూ.4,200 ఆర్థిక సాయం అందుతున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి రవళి, ఏఈవోలు, ఎఫ్‌వోలు, రైతులు పాల్గొన్నారు

## చిగురుమామిడిలో రోడ్డు విస్తరణ బాధితుల రిలే దీక్ష

### బైపాస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్




**చిగురుమామిడి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న బాధితులు గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రహదారి విస్తరణతో సుమారు 300 కుటుంబాలు ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు సముచిత నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో గ్రామం వెలుపల నుంచి బైపాస్ రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు. 'ఊర్లో నుంచి నాలుగు వరుసల రహదారి వద్దు.. బైపాస్ రహదారే ముద్దు' అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. దీక్షకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ ఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ నిరాహారదీక్షలో ఉల్లెంగుల తిరుపతి, బాలరాజు, గుగ్గిళ్ళ వేణుమాధవ్, రాజిరెడ్డి, అంజయ్య, తిరుపతి, వెన్నయ్య, వెంకటి, లక్ష్మీ, రవీందర్, స్వర్ణ, కనకవ్వ, రజిత,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బాధితులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి

**కోరుట్ల రూరల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**



మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ మహిళ మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండె గంగు (75) శ్రీరామ ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందింది. మృతురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఆమె కుమారుడు శ్రీనివాస్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# డ్రైనేజీ ఏర్పాట్లపై మున్సిపల్ చైర్మన్ పరిశీలన

**రాయికల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
రాయికల్ పట్టణంలో డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ తెలిపారు. గురువారం 8, 10వ వార్డుల్లో మురుగు కాలువల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం, నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి సిబ్బందితో చర్చించారు. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్,



రాకేష్ నాయక్, మచ్చ గంగ లక్ష్మి, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఫయాజ్ , వినయ్, విద్యుత్తు సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోమటి కొండాపూర్ స్వచ్ఛతా హి సేవ.

**బ్రహీంపట్నం అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమన్ని గ్రామ సర్పంచ్ కొప్పేలా పద్మజ వెంకట్ ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల లో ఉప సర్పంచ్ రెబ్బసి. సాగర్.వార్డ్ సభ్యులు. పాలక వర్గ సభ్యులు మహిళా సంఘం సభ్యులు. అందరి సహకారం తో శ్రమ దానం తో పాఠశాల ఆవరణం శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పేలా. పద్మజవెంకట్,ఉప సర్పంచ్ రెబ్బసి. సాగర్,గ్రామ కార్యదర్శి.మనోజ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు. సుధారాణి,వార్డ్ సభ్యులు బన్న. లావణ్య,ఫీల్డ్ అసిస్టెంట్ బన్న పోచయ్య,వి ఓ. గుండెలనవ్య శ్రీ పీటీసీమహదేవ్.వి ఓ. జుక్కుల. లక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు 11 మంది ఎంపిక



**హుస్నాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
హుస్నాబాద్ మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు--2026కు 11 మంది ఉపాధ్యాయులను మండల స్థాయిలో ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఎంపికైన వారిలో డి. సుధర్మ, బి. మార్కండేయ, ఎస్. స్వరూప, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్‌ఎం, ఎస్. ప్రియంవద, హేమలత, ఎం. అనురాధ, జి. గాంధీ, కె. సంధ్య, ఎస్. సునీత, జి. కరుణాకర్‌రెడ్డి, పి. మహేందర్ ఉన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులకు అక్టోబర్ 1న హుస్నాబాద్ ఎంపీడీఓ కార్యాలయ హాల్‌లో అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాలల అభివృద్ధికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, ఎంపీడీఓ, ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పోషణ మాసం ముగింపు వేడుకల్లో సబ్ కలెక్టర్



**దేవరకొండ, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ కరోలిన్ చింగిటయాన్ మావి పాల్గొని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు రాగిజావ, బెల్లం, పల్లీలు, ఆకుకూరలు, సీజనల్ పండ్లు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మహిళల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేసి, సబ్ కలెక్టర్ ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను, ఎంపీడీవో పార్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధ, చిట్టెమ్మ, విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ సఫియా, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గురు మహేశ్వర్ రెడ్డికి అపూర్వ వీడ్కోలు





**తిమ్మాపూర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థుల పురోగతి కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయుడే అసలైన తరగతి గది సైనికుడని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేశ్ అన్నారు. డైట్ కరీంనగర్ లెక్చరర్ గుర్రాల మహేశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డైట్ అభివృద్ధికి మహేశ్వర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆయనపై డైట్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ మొండయ్య రచించిన 'గురు మహేశ్వరం' శతకాన్ని ఆవిష్కరించారు. గురువుపై అభిమానంతో పూర్వ విద్యార్థులు టాటా టియాగో ఈవీ కారును బహూకరించారు. కార్యక్రమంలో డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, కేవీఎస్ అనంతాచార్య, పూర్వ ప్రిన్సిపాల్ జయధీర్‌రెడ్డి, శ్రీనివాస్, సంపత్‌కుమార్, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడు నెమూరి భూమయ్యకు సన్మానం



**కోరుట్ల రూరల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నెమూరి భూమయ్య నియమితులైన సందర్భంగా ప్రకాశం సేవా సమితి సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షుడు మాకునూరి రఘు మాట్లాడుతూ భూమయ్యకు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నియామకానికి సహకరించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్, అభిషేక్, రాహుల్, పవన్, సాయి అరుణ్, దినేష్, నవదుర్గ సేవ సమితి సభ్యుడు నీలి మనిసాయి పటేల్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు నాగిరెడ్డిపేట విద్యార్థులు



**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బిక్కనూరులో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీల్లో నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేట జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్--16 విభాగంలో నందిని, భవాని, మనోహర్, అండర్--19 విభాగంలో విష్ణువర్ధన్, సాకేత్, మిథున, మానుశ్రీ ఎంపికయ్యారు. బాలికల రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆసిఫాబాద్‌లో, బాలుర పోటీలు 13, 14, 15 తేదీల్లో శామీర్‌పేట్‌లో జరగనున్నాయి. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఉపాధ్యాయులు రాంప్రసాద్, శ్రీనివాస్, రాజు, సందీప్, పీడీ సబ్బత్ కృష్ణ అభినందించారు.

## వర్షాభావంతో పత్తి రైతుల ఆందోళన

**రాయికోడ్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



రాయికోడ్ మండలంలో వర్షాభావంతో పత్తి పంటలు ఎండిపోతుం డటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీఎస్పీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పిప్పడపల్లి మోహన్ అన్నారు. ఎకరాకు సుమారు రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రాయికోడ్‌ను కరువు మండలంగా ప్రక టించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందించడంతో పాటు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సహాయం అందించాలని కోరారు.

## ఎస్‌ఏ--1 జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనం రద్దు చేయాలి

### ఎంఈఓకు ఉపాధ్యాయ సంఘాల జేఏసీ వినతి



**రాయికోడ్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలల్లో 6, 9వ తరగతుల ఎస్‌ఏ--1 పరీక్షల జవాబు పత్రాలకు ప్రతిపాదించిన బాహ్య మూల్యాంకన విధానాన్ని రద్దు చేసి, గతంలో కొనసాగిన విధానంలోనే మూల్యాంకనం చేపట్టాలని రాయికోడ్ మండల ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం ఎంఈఓ జి. నర్సింహులుకు వినతిపత్రం అందజేశారు. బాహ్య మూల్యాంకనంతో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యాదవులు, టీపీటీఎఫ్ అధ్యక్షుడు ఫిరంగుల గోపాల్, ప్రధాన కార్యదర్శి నాగరాజ్, తపస్ అధ్యక్షుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ హెచ్‌ఎం నాగేష్, పాంపాడు హెచ్‌ఎం సంగీత, రాయికోడ్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, మల్లేశం, ధనరాజ్, అఖిలేష్, రాములు, శ్రీనివాస్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు

### సర్పంచ్ నల్లగంతుల రవి



**డిండి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
డిండి మండల కేంద్రంలో కోతుల బెడద నివారణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోతులు ఇళ్లలోకి, వ్యాపార సముదాయాల్లోకి చొరబడి ఆహార పదార్థాలను నాశనం చేయడంతో పాటు చిన్నారులు, వృద్ధులను భయపెడుతున్న నేపథ్యంలో గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక వలలు, బోన్లతో కోతులను పట్టుకుంటున్నారు. పట్టుకున్న కోతులను సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెడతామని సర్పంచ్ నల్లగంతుల రవి తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**డిండి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



డిండి మండల కేంద్రంలోని విద్యాసాగర్‌రెడ్డి వైన్స్ సమీపంలో బుధవారం ఉదయం సుమారు 6 గంటలకు గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. సుమారు 65 ఏళ్ల వయసున్న ఈ వ్యక్తి కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ, సాయిబాబా ఆలయం సమీపంలోని బేకరీ వద్ద భిక్షాటన చేసే వాడని స్థానికులు తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని దేవరకొండ మార్చురీలో భద్రపరిచినట్లు డిండి ఎస్ఐ సీహెచ్ బాలకృష్ణ తెలి పారు. వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే డిండి పోలీసులను సంప్రదించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు.

## బీజేపీ దివ్యాంగుల విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా ముంత మల్లేష్ యాదవ్



**గుండ్లపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన ముంత మల్లేష్ యాదవ్‌ను బీజేపీ దివ్యాంగుల విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్, రాష్ట్ర కో-కన్వీనర్ గోలి ప్రభాకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల సాధన కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తనకు బాధ్యత అప్పగించిన నాయకులకు మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిండి పాపిరెడ్డి, దాసరి వెంకటయ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్



**రాజాపేట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బీపీ, షుగర్ పరీక్షల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సుమారు 16 మంది కార్మికులకు పరీక్షలు చేశారు. స్థానిక సర్పంచ్ కోయ మధు, రేణిగుంట పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజ్, సీహెచ్‌ఓ విజయరాణి, ఎంపీహెచ్‌ఈఓ భీకునాయక్, ఏఎన్‌ఎం అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## పీఆర్టీయూ హవేలీ ఘన్‌పూర్ మండల నూతన కార్యవర్గం

**హవేలీ ఘన్‌పూర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



పీఆర్టీయూ హవేలీ ఘన్‌పూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందారాం రఘుబాబు, ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కే. శృతి, ఉపాధ్యక్షులుగా ఎన్. శ్రీనివాస్, లావణ్య, కార్యదర్శులుగా రాజ్‌కుమార్, సంతోష్, మహిళా కార్యదర్శులుగా స్వప్న, స్రవంతి, మల్లారెడ్డి ఎన్నికయ్యారు. సమావేశంలో పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, మహేష్, టి. శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, లక్ష్మీకాంతం, ఎన్నికల అధికారులు అమీర్ ఉద్దీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఎన్ని కోట్లు ఇచ్చారు?





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎంత నిధులు కేటాయించింది? ఎన్ని కోట్ల బకాయిలు చెల్లించిందో స్పష్టమైన లెక్కలు వెల్లడించాలని బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్డర్లు తగ్గడం, బకాయిలు పేరుకుపోవడంతో వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ చొరవతో సుమారు రూ. 3,300 కోట్ల మేర ప్రోత్సాహం అందించామని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, కొత్త ప్రభుత్వ ఆర్డర్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం





**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

చిన్నారుల సంక్షేమం, మహిళా శిశు సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా బీజేపీ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్‌రెడ్డి, వేణు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

### బీజేపీలో చేరికలు

కరీంనగర్ 13వ డివిజన్‌కు చెందిన గంగిపల్లి అంజలి, ఉస్మాన్‌పురకు చెందిన డాక్టర్ లతా విశ్వజన్ బీజేపీలో చేరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## మెదక్ అభివృద్ధికి కొత్త దిశ



**మెదక్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

మెదక్ పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. పట్టణ అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా రోడ్లు, డ్రైనేజీ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ రూపంలో ప్రజలకు కనిపించేలా చేపడుతున్నామని తెలిపారు. ప్రధాన కూడళ్ల అభివృద్ధితో పాటు ఛత్రపతి శివాజీ మహారాజ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెదక్‌తో పాటు రామాయంపేట ప్రాంతంలోనూ దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని రోహిత్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తో పాటు మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ డి. నరేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు,వార్డు కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు, టౌన్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాపయ్యపల్లి శివారులో యువకుడి హత్య.. నలుగురు అరెస్ట్

### వివాహేతర సంబంధంపై పాత కక్షలే కారణం..

### మరో ఐదుగురి కోసం గాలింపు

**హుజురాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

హుజురాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దపాపయ్యపల్లి శివారులో ఎస్ఆర్ఎస్పీ కాలువ వద్ద సెప్టెంబర్ 27న జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నట్లు గుర్తించగా, ప్రధాన నిందితులు అమరగొండ ప్రశాంత్, రాజ్‌కుమార్, అమరగుండ రిత్విక్, తుమ్మల అఖిల్‌లను అరెస్ట్ చేశారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. కమలాపూర్ మండలం ఉప్పల్‌పల్లికి చెందిన వడిగే రాకేష్ (30)ను పాత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. రాకేష్‌ను మద్యం సేవించేందుకు తీసుకెళ్లి పెద్దపాపయ్యపల్లి శివారులోని కాలువ వద్దకు తీసుకెళ్లిన నిందితులు కత్తులతో దాడి చేశారు. ప్రధాన నిందితుడు ప్రశాంత్ గొంతుపై కత్తితో దాడి చేయడంతో రాకేష్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడేశారు. కాల్‌డేటా, సాంకేతిక ఆధారాలు, క్లూస్





టీమ్ సహకారంతో నిందితులను గుర్తించిన పోలీసులు ఎల్కతుర్తిలోని ఓ అద్దె ఇంట్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.

## సోమిడి లింగయ్య వర్ధంతి కార్యక్రమంలో పోడేటి రామస్వామి

### కుటుంబానికి అండగా ఉంటానని భరోసా





**ఇల్లంతకుంట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండలం బూజునూర్ గ్రామానికి చెందిన సోమిడి లింగయ్య వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి హాజరై లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని రామస్వామి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద సాంబయ్య, మాజీ సర్పంచ్ సరికొమ్ముల సదానందం, తిప్పారపు రవి, సరికొమ్ముల జంపయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు



**రాయికల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**

రాయికల్ మండలం కుమ్మరిపల్లెలోని అంగన్వాడీ కేంద్రంలో అల్లీపూర్ సెక్టార్ సమావేశం, పోషణ మాసోత్సవాలను సెక్టార్ సూపర్‌వైజర్ రాధా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీఓ జయప్రద హాజరై పోషణ మాసం, అంగన్వాడీ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రీస్కూల్ కార్యక్రమాలను సిలబస్ ప్రకారం నిర్వహించాలని, మెనూ ప్రకారం పిల్లలు, తల్లులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని చిన్నారులను గాంధీజీ వేషధారణలో అలంకరించి ఆయన సేవలను వివరించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మహిళలు, అంగన్వాడీ సిబ్బంది కూరగాయలు, ఆకుకూరలు, పూలతో బతుకమ్మను పేర్చి ఉయ్యాల పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## రసూలాబాద్‌లో స్వచ్ఛతా హి సేవ



**కొమురవెల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసూలాబాద్ గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకమండలి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఇళ్ల పరిసరాల్లో చెత్త వేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలని సూచించారు. కార్యక్రమంలో యువత, మహిళలు, గ్రామస్తులతో పాటు పంచాయతీ కార్యదర్శి బాల నరసయ్య, మాజీ సర్పంచ్ స్వామిగౌడ్, పాఠశాల సిబ్బంది, వార్డు సభ్యుడు పరశు రాములు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ రక్షణ చట్టం తక్షణమే తీసుకురావాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి: బీసీ జేఏసీ

**జమ్మికుంట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

బీసీల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని హుజురాబాద్ నియోజకవర్గ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న డిమాండ్ చేశారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు హుజురాబాద్‌లో బీసీ రక్షణ చట్టంపై అవగాహన, చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీ రక్షణ చట్టం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వన్నాల శివాజీ, ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, కొలిపాక క్రాంతికుమార్, మామునూరి ప్రవీణ్‌కుమార్, తాళ్లపల్లి రమేష్, మంచికట్ల మురళి, చిలుకమారి శ్రీనివాస్, దేవసాని ప్రియదర్శిని, మంద బిక్షపతి, కానుగంటి శ్రీనివాస్, గోస్కుల మధుకర్, గరవేన శ్రీకాంత్, కన్నెబోయిన రాజయ్య, దాసరి మల్లేశం, పిల్లి రాజు, రావుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజుల సెలవు

### అక్టోబర్ 5న పునఃప్రారంభం




**జమ్మికుంట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

మహాత్మా గాంధీ జయంతి, వారాంతపు సెలవుల కారణంగా జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు అక్టోబర్ 2 నుంచి 4 వరకు వరుసగా మూడు రోజుల పాటు సెలవు ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందం తెలిపారు. ఈ మూడు రోజుల్లో పత్తి కొనుగోళ్లు, విక్రయాలు, వేలం తదితర కార్యకలాపాలు నిర్వహించబడవని పేర్కొన్నారు. రైతులు, అడ్తి, పత్తి వ్యాపారులు, గుమస్తాలు, హమాలీలు, దడవాయిలు, ట్రాక్టర్--ట్రాలీ డ్రైవర్లు సెలవులను గమనించి సహకరించాలని కోరారు. అక్టోబర్ 5 సోమవారం నుంచి మార్కెట్ యార్డు యథావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తుందని చైర్‌పర్సన్ తెలిపారు.

## విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను సందర్శించిన న్యాయ సేవా కమిటీ



**నర్సాపూర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని విజన్ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను న్యాయవాది కాట్రోత్ రాజునాయక్, సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధుల బాగోగులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించిన న్యాయవాది రాజునాయక్.. చట్టపరమైన సమస్యలు ఎదురైతే మండల లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీస్ సిబ్బంది సుభాష్, శ్రీనివాస్, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా డా. పైడి ఎల్లారెడ్డి





**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యం, మృతి, ప్రమాదాలతో బాధపడుతున్న కుటుంబాలను ప్రముఖ వైద్యులు, బీజేపీ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి బుధవారం పరామర్శించారు. బాధితులకు మనోధైర్యం కల్పిస్తూ తనవంతు ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాజగంగాధర్ సోదరి, మాల్తుమ్మెద బూత్ అధ్యక్షుడు కర్రె సాయిలు తండ్రి, మహిళా నాయకురాలు కొండ మీరతాయి అత్త కరుణమ్మ కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదంలో కాలు విరిగిన బీజేపీ మండల కార్యదర్శి రాజును కూడా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఎస్‌హెచ్‌ఓగా బోయ వెంకటస్వామి బాధ్యతల స్వీకరణ

**పెద్దపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా సబ్‌ఇన్‌స్పెక్టర్ బోయ వెంకటస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నేరాల నియంత్రణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## వైద్య సంస్థల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి



**మెదక్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం నుంచి నిర్వహించిన గూగుల్ మీట్‌లో ఆమె మాట్లాడారు. ఆసుపత్రుల్లో అగ్ని, విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నివాస భవనాల్లో కొనసాగుతున్న ఆసుపత్రులను తనిఖీ చేసి, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర మార్గాలు, విద్యుత్ భద్రతా ఏర్పాట్లు నిబంధనల మేరకు ఉన్నాయో పరిశీలించాలని ఆదేశించారు. సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించడంపై శిక్షణ ఇవ్వాలని, అన్ని వైద్య సంస్థలను తనిఖీ చేసి సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు 'ఆసరా ప్రాణదాత--2026' అవార్డులు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యవసర సమయాల్లో పలుమార్లు రక్తదానం చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత--2026' జిల్లాస్థాయి అవార్డులను అందజేశారు.

ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్‌రావు పాల్గొన్నారు. రక్తదాతలను బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం.రవిచందర్, ఎస్.నిఖిల్, పి.సంతోష్, ఎస్.అద్వైత్ తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కార్డులతో అనేక ప్రయోజనాలు



**ధర్మారం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కమ్మర్‌ఖాన్‌పేటలో సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో గురువారం లేబర్ కార్డుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21 నుంచి 57 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అర్హులందరూ లేబర్ కార్డులు పొందాలని, వాటితో అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వీఓఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఖ

## ప్రజారోగ్యంపై రౌండ్ టేబుల్ సమావేశం



**కరీంనగర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లాలో ప్రజారోగ్య సమస్యలు, పరిష్కార మార్గాలపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో అక్టోబర్ 6న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి 24 గంటల అత్యవసర వైద్యం, మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచాలని కవిత కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చుల్లో పారదర్శకత, అధిక బిల్లుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 6న ఉదయం 11 గంటలకు మంచిర్యాల చౌరస్తా సమీపంలోని హోటల్ మహతిలో సమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, వైద్య నిపుణులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## మున్సిపల్ చైర్మన్ పాలనపై బీజేపీ విమర్శలు

### చైర్మన్ రాజీనామా చేయాలి: మద్దూరి రాజు



**పటాన్‌చెరు, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ పాలనలో అక్రమ వసూళ్లు, అవినీతి కారణంగా మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు మద్దూరి రాజు ఆరోపించారు. చైర్మన్ తీరుపై అసంతృప్తితో పలువురు కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. చైర్మన్--కౌన్సిలర్ల మధ్య అంతర్గత విభేదాల వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడపలేకపోతే చైర్మన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు



**రాయికల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం కుమ్మరిపల్లెలో అల్లీపూర్ సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ రాధా సమక్షంలో జరిగిన కార్యక్రమానికి సీడీపీఓ జయప్రద హాజరై అంగన్వాడీ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటిస్తూ ప్రీస్కూల్ కార్యక్రమాలను సిలబస్ ప్రకారం నిర్వహించాలని, మెనూ ప్రకారం పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా చిన్నారులను గాంధీజీ వేషధారణలో అలంకరించి ఆయన సేవలను వివరించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మహిళలు, అంగన్వాడీ సిబ్బంది కూరగాయలు, ఆకుకూరలు, పూలతో బతుకమ్మను పేర్చి ఉయ్యాల పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు,మహిళా టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, మహిళలు హాజరైనారు.

## 108 అంబులెన్స్ పైలెట్ ఖలీల్‌కు ఘన వీడ్కోలు

**శంకరపట్నం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**



శంకరపట్నం మండల 108 అంబులెన్స్ పైలెట్‌గా సేవలందించిన కాజా ఖలీల్ ఉల్లా పదవీ విరమణ సందర్భంగా తోటి ఉద్యోగులు, మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహి ంచారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ పాల్గొని ఖలీల్ సేవలను అభినందించారు. సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తుచేశారు. అనంతరం ఖలీల్‌ను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, 108 సిబ్బంది, మిత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం 108 సిబ్బంది ఈఎంటీ గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్లు గోపికృష్ణ, సదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజేందర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేద సంస్కృతి పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర కీలకం

**చతుర్వేద సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, అక్టోబర్ 1, (తెలంగాణ వాణి):**
తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ భవనంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు--10వ చతుర్వేద సదస్సులో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద శాస్త్ర పండితులు, బ్రాహ్మణోత్తముల సమక్షంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, వేద సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో బ్రాహ్మణ సమాజం విశిష్టమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. వేదాలు, శాస్త్రాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షిస్తూ సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్న వేద పండితుల సేవలు ఎంతో గౌరవనీయమైనవని పేర్కొన్నారు. సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వం మరింత బలోపేతం కావాలంటే వేద సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వేదాలు కేవలం ఆధ్యాత్మిక జ్ఞానానికి మాత్రమే కాకుండా, మానవతా



విలువలు, క్రమశిక్షణ, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలోనూ ఈ సమావేశాలకు తాము ఆతిథ్యం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సొంత నిధులను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వాసుదేవరావు, రామచంద్రాపురం మండల కార్యదర్శి చంద్రశేఖర్ జోషి, సంగారెడ్డి జిల్లా సభ్యులు వామనభట్ల ప్రకాశ శర్మ తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ్యులు, వేద పండితులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గీతంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**పటాన్ చెరు, అక్టోబర్ 1, (తెలంగాణ వాణి):**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం, జాతీయ ఫార్మసీ వారోత్సవాలు-2026ను ఘనంగా జరుపు కున్నారు. సూక్ష్మజీవి నాశిని నిరోధకత (ఏఎంఆర్) అవగాహనా కార్యక్రమంలో భాగంగా, 'యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కోవడం' అనే ఇతివృత్తంతో వీటిని నిర్వహించారు.ఇందులో భాగంగా, ఫార్మా క్విజ్, సైంటిఫిక్ పోస్టర్ ప్రజెంటేషన్ (శాస్త్రీయ గోడపత్రికల రూపకల్పన), డిజిటల్ రీల్స్ మేకింగ్, నుక్కడ్ నాటక్ (అవగాహన వీధి నాటకం), సైటూన్స్ (సైన్స్ కార్టూన్లు), కరపత్రాల రూపకల్పన వంటి పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధమాన ఫార్మసిస్టులకు వారి సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం, భావప్రసార నైపుణ్యాలు, బృంద స్ఫూర్తిని ప్రదర్శించే అవకాశాలను ఈ పోటీలు కల్పించాయి. సృజనాత్మకతతో, చురుకుగా పాల్గొన్న ప్రతిభావంతులైన విద్యార్థుల ఉత్సాహం, నూతనత్వం, అర్థవంతమైన కృషిని ఫార్మసీ స్కూల్



యాజమాన్యం గుర్తించింది. వారి అంకితభావం, అద్భుతమైన భాగస్వామ్యాన్ని ప్రశంసిస్తూ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు, చిరస్మరణీయమైన బహుమతులను అందజేసి, సత్కరించారు. ఎంతో ఉపయుక్తంగా, అర్థవంతంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఇందులో పాల్గొన్న విద్యార్థులు హర్షాన్ని వెలిబుచ్చారు.

## రుద్రారం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా కార్యక్రమం

**పటాన్ చెరు, అక్టోబర్ 1, (తెలంగాణ వాణి):**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి చెందిన ఎన్.సి.సి. క్యాడెట్లు, సిబ్బంది 2026 అక్టోబరు 1న (గురువారం) రుద్రారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో 'ఒక గంట, అంతా కలిసి' అనే సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యత గురించి పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రత, పౌర బాధ్యత, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం గా ఈ కార్య క్రమం చేపట్టారు. గీతం ఎన్.సి.సి. క్యాడెట్లు, సిబ్బందిని రుద్రారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాగతించి, పరిశుభ్రత, బాధ్యతాయుతమైన పౌర పద్ధతులను ప్రోత్సహించడంలో విద్యార్థులను భాగస్వాములను చేయడానికి వారు చేసిన ప్రయత్నాలను అభినందించారు.క్రీడా విభాగం కోచ్ లు, సిబ్బంది సహకారంతో, గీతం, హైదరాబాదు




ఎన్.సి.సి. యూనిట్ సమన్వయకర్త లెఫ్టినెంట్ అజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పర్యవేక్షించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి సామూహిక చర్య, సమాజ భాగస్వామ్యం అత్యవసరం అనే సందేశాన్ని పునరుద్ఘాటిస్తూ, ఎన్.సి.సి. క్యాడెట్లు స్వచ్ఛతా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

## పెద్ద శంకరం పేట మండల పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడిగా నాయికోటి రాములు ఏకగ్రీవ ఎన్నిక





**పెద్ద శంకరం పేట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
పెద్ద శంకరం పేట మండల పీఆర్‌టీయూటీఎస్ సంఘం నూతన అధ్యక్షుడిగా బద్దారం ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న నాయికోటి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వచ్చే రెండేళ్ల కాలానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా వీరోజుపల్లి పాఠశాలలో పనిచేస్తున్న కిషోర్ ఎన్నికయ్యారు. అదేవిధంగా అసోసియేట్ అధ్యక్షుడిగా వై. సంతోష్‌కుమార్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు-1గా పి. వాణి, ఉపాధ్యక్షుడు-1గా ఎన్. గోపి, మహిళా ఉపాధ్యక్షురాలు-1గా ఎ. అనూషను ఎన్నుకున్నారు.కార్యదర్శి-1గా ఎస్. ప్రవీణ్‌కుమార్, మహిళా కార్యదర్శిగా బి. నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు-2గా సాయిబాబా, కార్యదర్శి-2గా దేవిసింగ్, కార్యదర్శి-3గా నరేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ ఎన్నికల ప్రక్రియకు రేగోడ్ మండల సంఘం బాధ్యులు అంజిబాబు, నాయక్ పర్యవేక్షకులుగా హాజరయ్యారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా పీఆర్‌టీయూటీఎస్ మాజీ గౌరవ అధ్యక్షుడు రామచంద్రాచారి, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.వి. రవీందర్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాయికోటి రాములు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలని నాయకులు సూచించారు. సమావేశంలో మండల నాయకులు ప్రసన్నకుమార్, గోపి, సంతోష్‌కుమార్, బేతయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్ పోస్టులు

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని ఏడు పీఎం శ్రీ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్యా సేవలు అందించేందుకు గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ఎల్. లలిత తెలిపారు. నియామకాలు నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు ఐదు నెలలపాటు కొనసాగనున్నాయి. ఎంపికైన వారికి నెలకు రూ.16,500 గౌరవ వేతనం చెల్లిస్తారు. అర్హులు అక్టోబర్ 2 నుంచి 7 వరకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు సమర్పించాలి. బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) లేదా జనరల్ బీఈడీతో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా/పీజీ డిప్లొమా ఉన్నవారు అర్హులు. మలహార్ రావు, చిట్యాల, గణపురం, కాళేశ్వరం, టేకుమట్ల, చెల్పూర్, గొల్లబుద్ధారం పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తారు.

## 'ఎక్ తారీఖ్ ఎక్ గంట ఎక్ సాత్' కార్యక్రమం



**హనుమకొండ, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి టౌన్):**
లాల్ బహదూర్ కళాశాల ఎన్‌సీసీ, 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో 'ఎక్ తారీఖ్ ఎక్ గంట ఎక్ సాత్' పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. ఎన్‌సీసీ అధికారులు కల్నల్ ఎస్ఎస్ రామదురై, లెఫ్టినెంట్ కల్నల్ రవిసునారే ఆదేశాల మేరకు కళాశాల పరిసరాలతో పాటు ములుగు రోడ్డు జంక్షన్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలను శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని ప్రిన్సిపల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, కాడెట్స్ రశ్మిత, గోకుల్, శిరీష,అనూష, హేమంత్, రాకేష్, రియాన్,మహేష్, స్వాతి,మహేశ్వరి , శారద, కుషల్, మోక్షజ్ఞ, రిత్విక్ సాయి,కార్తీక్, అక్షయ అశోక్ రక్షిత్ పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం

### బాలామృతం, యూనిఫాంల పంపిణీ

**కోరుట్ల రూరల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
ధర్మారం గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేయడంతో పాటు అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంలు అందజేశారు. గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తల్లి--శిశు ఆరోగ్యం, పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి, సూపర్వైజర్ తేజస్విని, ఉపసర్పంచ్ గణేష్, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద కందుకూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక తరగతులు ప్రారంభం




**ధర్మారం, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గురువారం నుంచి సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడం, వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ అందించడం, పరీక్షలకు మెరుగ్గా సిద్ధం చేయడం లక్ష్యంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు సహకరించి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. విద్యావాలంటీర్లు అరుణశ్రీ, సౌజన్య ప్రత్యేక తరగతుల్లో సేవలు అందించనున్నారు.

## 'హలో బహుజన చలో హైదరాబాద్' సభను విజయవంతం చేయాలి



**డిండి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'హలో బహుజన చలో హైదరాబాద్' సభను విజయవంతం చేయాలని దేవరకొండ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు కామేపల్లి సైదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిండి మండలంలో సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. బహుజనులు, బీఎస్పీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సైదులు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రశాంత్, మధు,కుమార్ రాజు, వంశీ, ప్రవీణ్ కుమార్ సంజయ్ వరుణ్ కుమార్ తదితర బహుజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న దైద రవీందర్



**నకిరేకల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి):**
నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గురువారం నిర్వహించిన బోనాల పండుగలో తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై అసెంబ్లీలో సంతాప తీర్మానం

**నర్సంపేట, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై తెలంగాణ శాసనసభ సంతాపం వ్యక్తం చేసింది. ఆయన రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను స్మరిస్తూ సెప్టెంబర్ 8న సభ సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతకం చేసిన సంతాప తీర్మానం ఫొటోకాపీని నల్లబెల్లి తహసీల్దార్ గురువారం వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సభ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం



**చౌటుప్పల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
పరిసర గ్రామాల్లో నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దివీస్ పరిశ్రమ సహకారంతో రూ.50,53,560 విలువైన 1,25,270 నోట్ పుస్తకాలను సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధితో పాటు నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివీస్ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి, వార్డు సభ్యురాలు అమరావతి, చైర్మన్ సుగుణమ్మతో పాటు దివీస్ పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు సామాజిక రంగంలో రాణించాలి



**వనపర్తి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విశ్రాంత ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజాసేవ చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన కొండ మంజులతను గురువారం వనపర్తిలోని ఆమె స్వగృహంలో కళా వేదిక ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. 37 ఏళ్లకు పైగా ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారిగా సేవలందించిన మంజులత ప్రజల ప్రశంసలు, సత్కారాలు పొందారని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. విశ్రాంత సమయంలో మహిళల అభ్యున్నతికి ఆమె కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కందూరు నారాయణరెడ్డి, ఎంఈఓలు మద్దిలేటి, శివప్రసాద్, బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం




**వనపర్తి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికలు, సేవా జ్యోతి కార్యక్రమాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమై నవంబర్ 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ నాయకులు చేపట్టాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాజీవితాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న 'సేవా జ్యోతి' యాత్రను జిల్లాలోని ప్రతి శక్తి కేంద్రం నుంచి పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బొక్క బాల్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయంలో 33 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### అక్టోబర్ 13 చివరి తేదీ.. ఎంబీబీఎస్, నర్సింగ్, పారామెడికల్ అర్హులకు అవకాశం

**భూపాలపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో ఖాళీగా ఉన్న 33 పోస్టులను ఒప్పంద, తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. మధుసూదన్ తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ 12, స్టాఫ్ నర్స్ 9, ల్యాబ్ టెక్నీషియన్ 4, సెకండ్ ఏఎన్ఎం 3తో పాటు పీడియాట్రిషియన్, జనరల్ ఫిజీషియన్, ఎస్‌టీఎల్ఎస్, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్/స్పెషలిస్ట్ ఎడ్యుకేటర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 3 ఉదయం 10.30 గంటల నుంచి 13 సాయంత్రం 5 గంటల వరకు భూపాలపల్లి ఐడీఓసీలోని ఎఫ్-25 బ్లాక్‌లో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పోస్టుల వారీగా విద్యార్హతలు, రోస్టర్, ఇతర వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని డీఎంహెచ్ఓ కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధిలో మేఘా మార్క్

- రాష్ట్రంలోనే వనపర్తికి రెండవ స్థానం
- 34 నెలల్లో రూ.20 కోట్ల సీఎంఆర్ఎఫ్ పంపిణీ
- ఎల్ఓసీ 9,18,50000 కోట్లు
- ప్రత్యేక సిబ్బందితో పర్యవేక్షణ
- పార్టీలకతీతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి
- సీఎంఆర్ఎఫ్లో 7,872 మందికి దాదాపు రూ.20 కోట్లు
- ఎల్ఓసీ ద్వారా 469 మందికి రూ.91850000 కోట్ల వైద్యసాయం
- వనపర్తి--హైదరాబాద్‌లో ప్రత్యేక సిబ్బంది దరఖాస్తు నుంచి సహాయం అందే వరకు నిరంతర పర్యవేక్షణ

**వనపర్తి : అక్టోబర్ 1, (గంధం రవి కుమార్ తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఒక పేద కుటుంబంలో అనారోగ్యం అంటే కేవలం ఒక మనిషి ఆరోగ్య సమస్య కాదు. ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుంగిపోయే పరిస్థితి. ఆసుపత్రి ఖర్చులు ఎలా భరించాలో తెలియక, వైద్యం ఎక్కడ చేయించాలో అర్థంకాక, చివరకు ఎవరి సాయం కోరాలో తెలియని కుటుంబాలకు ఆ సమయంలో ఒక భరోసా కావాలి. అలాంటి ఆపద సమయంలో "అన్నా" అని పిలిస్తే.. "నేనున్నా" అంటూ ముందుకు వస్తున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్), లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నియోజకవర్గంలోని నిరుపేదలకు వైద్యపరమైన సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అనారోగ్యంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడకుండా, అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా ఎమ్మెల్యే కార్యాలయం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి నిరంతరం సేవలందిస్తూ వస్తుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఇప్పటివరకు 7,872 మంది లబ్ధిదారులకు రూ.19,98,40700, అంటే దాదాపు రూ.20 కోట్ల మేర ఆర్థిక సహాయం అందింది. పేద కుటుంబాల్లో తీవ్రమైన అనారోగ్యానికి గురైన వారికి వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గిస్తూ ఈ సహాయం అండగా నిలుస్తోంది.2026 అక్టోబర్ 2 నాటికి వనపర్తి నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద 7,872 మందికి రూ. 20 కోట్ల సాయం నేరుగా లబ్ధిదారులకు అందించారు.






సీఎంఆర్ఎఫ్ తో పాటు అత్యవసరంగా, ఖరీదైన వైద్యం అవసరమైన వారికి (ఎల్ఓసీ) ద్వారా కూడా మేఘారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటివరకు 469 మందికి రూ.9,18,50000 విలువైన ఎల్ఓసీ సహాయం అందించారు.అనారోగ్యంతో పోరాడుతున్న మనుషులు, వైద్య ఖర్చులతో సతమతమవుతున్న కుటుంబాలు, తమవారిని కాపాడుకోవాలనే ఆరాటంతో సహాయం కోసం ఎదురుచూసిన ఎన్నో జీవితాలు ఉన్నాయి.అందుకే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫైల్‌గా కాకుండా, ఒక కుటుంబ సమస్యగా చూడాలన్న దృక్పథంతో ఎమ్మెల్యే కార్యాలయం వ్యవహరిస్తోంది.ప్రభుత్వ సహాయం కోసం ప్రజలు వనపర్తి నుంచి హైదరాబాద్ వరకు తిరుగుతూ ఇబ్బందులు పడకుండా వనపర్తి, హైదరాబాద్‌లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు ఎమ్మెల్యే మేఘారెడ్డి.
బాధితులు ఇంటి వద్ద బయలుదేరినప్పటి నుంచి వాళ్లకు చికిత్స జరిగి తిరిగి ఇంటికి చేరుకునేంతవరకు ఎమ్మెల్యే పర్యవేక్షణలోనే సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లు లేకుండా బాధితులను చూసుకోవడం గర్వకారణం.దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, సంబంధిత అధికారులతో సమన్వయం, తదుపరి చర్యలు.. ప్రతి దశలో బాధిత కుటుంబాలకు సహకారం అందించేలా ప్రత్యేక వ్యవస్థ కొనసాగుతోంది.సీఎంఆర్ఎఫ్ కోసం ప్రతి నెలా సుమారు 1,200 నుంచి 1,500 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఎక్కడ జాబిల్లి లేకుండా ఆన్లైన్ చేస్తూనే వస్తున్నారు.మరోవైపు అత్యవసర వైద్య అవసరాలున్న వారికి ప్రతి నెలా సుమారు 15 నుంచి 20 ఎల్ఓసీ కేసుల పరిష్కారానికి సహకరిస్తున్నారు.వీటి ద్వారా తక్కువకు తక్కువ రూ.పదివేల సహాయం నుంచి రూ. ఐదు, ఆరు లక్షల వరకు సహాయం అందుకుంటున్నారు లబ్ధిదారులు.
అత్యంత ముఖ్యంగా పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. అనారోగ్యం వస్తే అప్పులు చేయాల్సిన పరిస్థితి రాకూడదని, డబ్బుల కొరతతో మంచి వైద్యం దూరం కాకూడదని.. ప్రభుత్వం అందించే సహాయాన్ని సకాలంలో ప్రజలకు చేరవేయడమే మేఘారెడ్డి ప్రత్యేక శ్రద్ధగా మారింది. అందుకే సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ సేవలు వనపర్తి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఒక భరోసాగ నిలుస్తున్నాయి.

## అన్ని గ్రామాలు బాల్యవివాహ రహితంగా తీర్చిదిద్దాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని అన్ని గ్రామాలను బాల్యవివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి టి. రాజేంద్రప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీపీయూ కార్యాలయంలో 'బాల్యవివాహ రహిత భారత్' కార్యక్రమంపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామపంచాయతీల గ్రామసభల్లో 'బాల్యవివాహ రహిత గ్రామం' అంశాన్ని అజెండాలో చేర్చి, బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు, నివారణలో గ్రామపంచాయతీలు, ప్రజల పాత్రపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో కే. రమేష్, స్వామి, సతీష్‌కుమార్, ప్రేమ్, కే. వినోద్, కౌన్సిలర్లు పద్మ, పద్మజారాణి, సంపత్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి



**నిర్మల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో విద్యాసంస్థల్లో వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, డ్రైనేజీతో పాటు నిర్మాణ, మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న పనులను త్వరగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమ తహసీల్దార్ కార్యాలయంలో ఉద్రిక్తత

దోమ : వికారాబాద్ జిల్లా దోమ మండలంలో భూ వివాదం తారస్థాయికి చేరింది. కుటుంబ భాగస్వామ్య పంపకాలు పూర్తి కాకముందే, తమ దాయాదులు భూములను రియల్టర్లకు అమ్ముతున్నారంటూ మోత్కూర్ గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ రైతులు దోమ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికారులు స్పందించకపోవడంతో విసుగుచెందిన కొందరు రైతులు ఒంటి పై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.







## ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పదవి బీసీ-ఈ ముస్లింలకు ఇవ్వాలి

**నిర్మల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
నిర్మల్ నియోజకవర్గంలో ఎఫ్ఎస్‌సీఎస్ రైతు సహకార సంఘం చైర్మన్, మార్కెట్ కమిటీ తదితర నామినేటెడ్ పదవుల్లో బీసీ-ఈ ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షుడు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ షేక్ ముజాహిద్ డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. తాను పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నప్పటికీ నామినేటెడ్ పదవి దక్కలేదని షేక్ ముజాహిద్ పేర్కొన్నారు. బీసీ-ఈ ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సామాజిక న్యాయం పాటించాలని కోరారు.

## కష్టపడి చదివితే ఉద్యోగం సాధించవచ్చు



**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కష్టపడి చదివితే పోలీస్ ఉద్యోగం సాధించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ డీటీసీలో కానిస్టేబుల్, ఎస్సై ప్రాథమిక పరీక్షలకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను ఆయన గురువారం పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు. 60 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో సుమారు 380 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారు.
అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ, ప్రతిరోజూ తరగతుల్లో బోధించిన అంశాలను అదే రోజు పునశ్చరణ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, చరిత్ర, పాలిటీ, ఇంగ్లిష్, మెంటల్ ఎబిలిటీ అంశాలతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను సుమారు 300 మంది అభ్యర్థులకు అందజేశారు. పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ప్రాథమిక పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి. మౌనిక , ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు, ఆదిలాబాద్ రూరల్ ఎస్సై లు వి. విష్ణువర్ధన్, ప్రవీణ్, అపరాజిత ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకుడు సాయి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ రెండో వారం నుంచి 'మీ ప్రమాణం' యాప్‌తో హాజరు తప్పనిసరి

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అక్టోబర్ రెండో వారం నుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా 'మీ ప్రమాణం' యాప్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, సమయపాలన, విధి నిర్వహణలో క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఈ నిబంధనను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. యాప్ వినియోగంపై ఈడీఎం ఆధ్వర్యంలో ఇప్పటికే అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి హాజరు నమోదు ప్రక్రియను సజావుగా పూర్తి చేయించాలని సూచించారు.

## ఘనంగా పోషణ్ అభియాన్--పోషణ మాసం వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చిట్యాల మండలం నైన్‌పాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ అభియాన్--పోషణ మాసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, గుడ్లు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో వివిధ పోషకాహార పదార్థాలు, పండ్లు, ఆకుకూరలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. బాల్య వివాహాల నిరోధం, గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీల బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సంక్షేమ శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సిబ్బందిపై దాడి.. కేసు నమోదు

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



హాజీపూర్ తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్ల నరికివేత జరుగుతున్న సమాచారంతో విధుల్లో ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నాయకోటి శ్రీనివాస్, ప్రదీప్ అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో హాజీపూర్ తండాకు చెందిన గంగారం, చందు, మరికొందరు తమ విధులకు ఆటంకం కలిగిస్తూ దాడికి పాల్పడ్డారని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.

## ఉమ్మడి జిల్లాలో 13 మంది సీఐల బదిలీ




**నిజామాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 13 మంది సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ 1వ టౌన్ సీఐ రఘుపతిని హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించగా, ఆయన స్థానంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్‌ను నియమించారు. నగర సర్కిల్ సీఐ శ్రీనివాస్‌రాజ్‌ను సీఎస్‌బీకి, ఆర్మూర్ పీఎస్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణను నగర సర్కిల్ సీఐగా బదిలీ చేశారు. సౌత్ రూరల్ సీఐ సురేష్‌కుమార్‌ను పీసీఆర్‌కు, ధర్పల్లి సర్కిల్ సీఐ బొడ్డు బిక్షపతిని సౌత్ రూరల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న చింతలతాడెం శ్రీనివాస్‌ను నార్త్ రూరల్ సీఐగా, కార్నె శ్రీధర్‌రెడ్డిని రూరల్ పీఎస్‌కు అటాచ్ చేశారు. మహిళా పీఎస్ సీఐ శ్రీలతను హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో పబ్బ ప్రసాద్‌ను మహిళా పీఎస్‌కు, గుమ్మడి మల్లేష్‌ను ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోగా, గుండు శ్రీకాంత్‌గౌడ్‌ను ఆర్మూర్ పీఎస్ ఎస్‌హెచ్‌వోగా నియమించారు.

## గ్రామ బహిష్కరణ అవాస్తవం

### తాళ్లరాంపూర్‌లో వీడీసీ లేదన్న గ్రామస్తులు

**నిజామాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై గ్రామ, కుల బహిష్కరణ జరిగిందన్న ఆరోపణలు అవాస్తవమని గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో అసలు వీడీసీ లేదని, తమపై కావాలనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. రెండేళ్ల క్రితం గ్రామంలో తలెత్తిన వివాదాలను అధికారులు, పోలీసులు జోక్యం చేసుకుని పరిష్కరించారని తెలిపారు. ప్రస్తుతం కూడా గ్రామంలో అన్ని ఉత్సవాలను కలిసికట్టుగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరూ డబ్బులు డిమాండ్ చేయలేదని, బహిష్కరణ ఆరోపణలపై సమగ్ర విచారణకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తమపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## వయోవృద్ధులు హక్కులపై అవగాహన అవసరం



**మంచిర్యాల, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**
వయోవృద్ధులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వయోవృద్ధుల అనుభవం సమాజానికి ఎంతో విలువైనదని, ఆస్తులను పిల్లలకు బదలాయించిన అనంతరం నిర్లక్ష్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రయ్య సూచించారు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కోసం నడక, యోగా వంటివి కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో సుమారు 35,250 మంది వయోవృద్ధులు పింఛన్లు పొందుతున్నారని చెప్పారు. అదనపు కలెక్టర్ వి.రాములు మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్టం--2007పై అవగాహన పెంచుకోవాలని, సమస్యల పరిష్కారానికి 14567 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులను అధికారులు సన్మానించారు.

## ఎస్ఐఆర్ నోటీసులకు ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ పత్రాలు

**నిజామాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు బీఎల్ఓలను నేరుగా కలవలేని పరిస్థితిలో వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా ధ్రువీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. జిల్లాలో ఇంకా 6,106 మందికి నోటీసులు అందించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో 3,865, ఆర్మూర్‌లో 1,631, బోధన్‌లో 16, బాన్సువాడలో 437, బాల్కొండలో 157 నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వలసలు, చిరునామాల్లో లేకపోవడం వల్ల నోటీసుల పంపిణీలో జాప్యం జరుగుతోందని, బీఎల్ఓల ద్వారా క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, నోటీసులపై విచారణను పారదర్శకంగా నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఈఆర్ఓలను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.

## ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుంది




**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఒక యూనిట్ రక్తం అత్యవసర పరిస్థితుల్లో ముగ్గురి ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్ అన్నారు. జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్, ట్రస్ట్ వ్యవస్థాపకుడు బండ అనిల్‌కుమార్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో రక్త కొరత ఉందని, అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, బాలింతలు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాద బాధితులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. సాధన, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ సుధాకర్, ఇన్‌చార్జి అల్లూరి సతీష్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి పెద్దపీట



**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వయోవృద్ధుల సంక్షేమం, భద్రతకు జిల్లా యంత్రాంగం ప్రాధాన్యతనిస్తోందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వృద్ధాశ్రమం, ప్రణాం డే కేర్ సెంటర్ల ద్వారా సేవలు అందిస్తున్నామని, వైద్య, కంటి పరీక్షలు, సంక్షేమ పథకాలను వృద్ధులకు అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఆస్తులు బదలాయించిన తర్వాత పిల్లల నుంచి నిర్లక్ష్యానికి గురైన వృద్ధులకు చట్టపరమైన పరిష్కార మార్గాలు ఉన్నాయని చెప్పారు. వృద్ధులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై బీజేపీ నేతల విమర్శలు

**భైంసా, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసా మున్సిపాలిటీ పరిధిలోని గణేష్‌నగర్, గుజరిగల్లిలో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న బియ్యం పరిమాణంలో తేడా ఉందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటోకు బదులుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ముద్రించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాధనం వృథా చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దిలీప్, ఆమీర్, కో-ఆప్షన్ సభ్యుడు లింగురాం, లబ్ధిదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

**నిర్మల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వ్యవసాయంతో అనుసంధానం చేసుకొని శాస్త్రీయ సాగు పద్ధతులను రైతులు అవలంబించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ సూచించారు. గురువారం నిర్మల్‌లో ఆత్మ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళాను కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. రైతులు నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణం, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం, రబీ సాగుకు సన్నద్ధత కోసం కిసాన్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే 100 శాతం పూర్తయిందని, ఫార్మర్ రిజిస్ట్రీలో 80 శాతానికి పైగా నమోదు జరిగిందని చెప్పారు. ప్రస్తుతం సుమారు 9,400




ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మేళాలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, సహకార తదితర శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి ఆధునిక సాగు పద్ధతులు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్‌తో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుంది



**నిర్మల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
గృహ వినియోగదారులు పీఎం సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజనను సద్వినియోగం చేసుకుని సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు సూచించారు. గురువారం నిర్మల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో సేవా సేతు కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, దరఖాస్తు విధానం, బ్యాంకు రుణ సదుపాయాలపై అధికారులు వివరించారు. అర్హులైన వినియోగదారులకు పథకం ప్రయోజనాలు అందేలా విద్యుత్, బ్యాంకింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సౌర విద్యుత్ వినియోగంతో సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు పథకంపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజినీర్ నాగరాజు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, టౌన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్‌తో, విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బయట సైనిక్ అండ్ నవోదయ స్కూల్ బోర్డ్

- **విద్యాసంస్థ లోపల మాత్రం సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ బోర్డు**
- **ప్రిన్సిపల్ రూమ్ లోకి వెళ్లే ద్వారం పక్కనే 2026 ర్యాంకుల బోర్డు**
- **ద్రోణ సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ పేరిట బోర్డు.**
- **మరి 2026 లోనే హుటాహుటినా సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ కు స్కూల్ పర్మిషన్ ఎలా వచ్చింది?**
- **ఏ నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారని వీరికి పాఠశాల పర్మిషన్**

**అక్టోబర్ 01 (తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్ టి ఎన్ రమేష్)**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జరుగుతున్న సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్లు, ప్రజలు ఆరోపిస్తున్న విధంగా, జిల్లా విద్యాశాఖ అధికారులకు నిజంగానే కాసులు కురిపిస్తున్నారా? మరి నిజాయితీగా వ్యవహరించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఉద్యోగ ధర్మానికి కట్టుబడి, భావి భారతీయుల్ని తీర్చిదిద్దేందుకు, అర్హత గల పాఠశాలలను ప్రోత్సహిస్తూ, అక్రమంగా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లు, నాణ్యత ప్రమాణాలు లేని విద్య బోధన, నాణ్యత ప్రమాణాలు లేని పాఠశాల ఆవరణ, విద్యార్థులకు క్రీడాస్థలం, ప్రహరి గోడ లేకుండానే, క్రీడా పరికరాలు లేకుండా, ప్రైవేటు యజమాన్యాలు కొనసాగిస్తున్న విద్యా వ్యాపారం. స్కూల్లో కనీసం లైబ్రరీ కూడా లేకుండా, ప్రైవేటు సంస్థలు హాస్టల్లను సైతం నిర్వహిస్తున్నాయి. నాణ్యతలేని భోజనం, నాణ్యత ప్రమాణాలు లేని మంచినీరూ, ఈస్టరీతిన ప్రైవేటు రాజ్యాన్ని నడిపిస్తున్న ఘనులు వీరు. విద్యాశాఖ చట్టానికి తూట్లు పొడుస్తూ, విద్యార్థుల భవిష్యత్తును విస్మరించి, కొనసాగిస్తున్న, సదరు విద్యాలయం పై, మరియు కోచింగ్ సెంటర్ పేరిట హాస్టల్ నిర్వహిస్తూ..

విద్యార్థుల బంగారు భవిష్యత్తును, నాశనం చేస్తున్న, సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ పాఠశాలలపై, కొరడా జూలిపించి, చర్యలు చేపట్టవలసిన విద్యాశాఖ, మౌనం వెనుక అర్థం ఏమిటని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. కేవలం విద్యాశాఖలోని అధికారులకు ప్రైవేటు సంస్థలు అందించే ధనమే ముఖ్యం కానీ, విద్యార్థులు, భావి భారతీయుల భవిష్యత్తు పట్ల వారికి




ఎలాంటి నిబద్ధత లేదని బాన్సువాడ డివిజన్లోని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఆరుగాలంకష్టించి పంట పండించి చేతికి వచ్చిన డబ్బులను రైతన్నలు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల కు కడుతుంటే, పేద మధ్యతరగతి ప్రజలు, అప్పులు చేసి, ఉన్న కాస్త భూమిని అమ్ముకొని, తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని ఆశయంతో, మోసపూరితమైన ప్రకటనలకు ఆకర్షితులై, ఇలాంటి విద్యాసంస్థల్లో తమరి పిల్లల్ని చేర్పిస్తూ, ఏటా 45 వేల నుంచి 85 వేల వరకు చెల్లిస్తూ, మోసపోతూనే ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు. ఇదంతా తెలిసిన విద్యాశాఖ అధికారులు మాత్రం, తమకేమీ పట్టనట్లుగా, వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. విధి నిర్వహణ పట్ల చిత్తశుద్ధి ఉంటే! విద్యాశాఖ జిల్లా అధికారులు వెంటనే స్పందించి, అక్రమార్కుల ఆట కట్టించాలని, ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు సైతం నమోదు చేయించాలని, బాన్సువాడ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు ఎంత చెప్పినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లేనని బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా, పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి, అధికారికంగా జీతభత్యాలు, వాహన సౌకర్యాలు, అన్ని అనుభవిస్తున్నప్పటికీ, అత్యాశతో ప్రైవేటు కేటుగాళ్ల తో మీలాకతై సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## మధు యాష్కీ గౌడ్ ను సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**ఏఐపీసీ చైర్మన్‌గా నియామకంపై హర్షం వ్యక్తం**

**కొత్తగూడెం, అక్టోబర్ 01 (తెలంగాణ వాణి)**
ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఏఐపీసీ) చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో మధు యాష్కీ గౌడ్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీగా మధు యాష్కీ గౌడ్ అందించిన సేవలు, విదేశాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏఐపీసీ చైర్మన్‌గా ఆయనకు బాధ్యతలు అప్పగించడం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని పేర్కొన్నారు. మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్, విద్యావంతులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసేందుకు



మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనమన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నక్క శ్రీనివాస్ నియామకం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి)**



టీపీసీసీ ఎస్సీ సెల్ క్యాతన్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా నక్క శ్రీనివాస్ నియమితులయ్యారు. ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పట్టణంలోని ఎస్సీ వర్గాల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని నక్క శ్రీనివాస్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎస్సీ సెల్‌ను బలోపేతం చేస్తానన్నారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్, అక్టోబర్ 01 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

## భైంసాలో బీజేపీ ధర్నా.. రాస్తారోకో



**భైంసా, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రధాని నరేంద్ర మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ భైంసాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద పట్టణ బీజేపీ అధ్యక్షుడు రావుల రాము ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, రవి, కొండ సాయిగౌడ్, రావుల పోషెట్టి, కాసరోల్ల ప్రవీణ్, అప్పాల రాకేష్, దగ్దే మాణిక్, ముళ్లవార్ అనిల్, ఆకుల రంజిత్, గంగా ప్రసాద్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పోలీసు శిక్షణను వినియోగించుకోవాలి



**నిర్మల్, అక్టోబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోనే ఉచిత శిక్షణ, భోజన సదుపాయాలు కల్పించడం అభ్యర్థులకు ప్రయోజనకరమని కలెక్టర్ తెలిపారు. పోటీని దృష్టిలో ఉంచుకుని కష్టపడి చదవాలని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ సుమారు 300 మంది అభ్యర్థులు శిక్షణకు నమోదు చేసుకున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పోలీసు సిబ్బందితో బోధన, తరచూ పరీక్షలు, ఫిజికల్ ఈవెంట్స్‌కు శిక్షణ అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయికిరణ్, డీఎస్పీ శ్రీనివాస్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ - విజయవాడ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో ప్రజలు సొంతూళ్లకు క్యూ కట్టారు. దీనికి తోడు రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట- కొయ్యలగూడెం మధ్య భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపులా కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయి.. నెమ్మదిగా కదులుతున్నాయి. తూప్రాన్ పేట నుంచి బొర్రలగూడెం వరకు జాతీయ రహదారిపై తారు వేసే పని చేపట్టారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వాహనాలు వచ్చే రోడ్డుపైకి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను మళ్లించారు. దీంతో సమస్య మరింత జఠిలమైంది.

# "ఏఐ సంస్థపై రూ. 7 వేల కోట్ల నష్టపరిహారం కోరిన ఊర్వశి రౌతేలా!"



బాలీవుడ్ హట్ బ్యూటీ బ్యూటీ ఊర్వశి , లాస్ ఏంజిల్స్‌కు చెందిన ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా తన పేరు, ఫోటోలు, వీడియోలను వాడుకుంటున్నారంటూ ఆమె లీగల్ యాక్షన్‌కు దిగారు. ఈ మేరకు మంగళవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ.. ఆ కంపెనీపై ఏకంగా రూ.7,000 కోట్ల నష్టపరిహారం కోరుతూ న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎవరి వ్యాపారాలు, బ్రాండ్స్ వారు పెంచుకోవాలని, కానీ ఎలాంటి అనుమతి లేకుండా తన పేరును వాడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఊర్వశి చేసిన ఈ హెచ్చరికలపై Bollywood. AI వ్యవస్థాపకుడు, సీఈఓ షీరాజ్ హసన్ వెంటనే స్పందించారు. ఊర్వశి వేస్తున్న రూ. 7,000 కోట్ల లీగల్ క్లెయిమ్ చాలా హాస్యాస్పదంగా ఉందని ఆయన కొట్టిపారేశారు. గతంలో ఊర్వశితో తాను చేసిన ఇంటర్వ్యూ వైరల్ కావడంతోనే ఈ వివాదం తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. ఆ ఇంటర్వ్యూలో బాలీవుడ్, ఏఐ భవిష్యత్తు గురించి మాట్లాడినప్పుడు ఆమె సరిగ్గా సమాధానం చెప్పలేక తడబడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఊర్వశి లీగల్ నోటీసులపై షీరాజ్ హసన్ దీటుగా బదులిచ్చారు. తాము ఎవరి నోటా బలవంతంగా ఆ మాటలు చెప్పించలేదని స్పష్టం చేశారు. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఏఐ భవిష్యత్తు ఏంటో, టెక్నాలజీ ఏ విధంగా మారుతుందో ముందుగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ మూవీస్, డిజిటల్ స్టార్స్ దేనని.. రాబోయే మార్పును ఎవరూ ఆపలేరని, దాన్ని అందరూ స్వీకరించాలని అన్నారు. ప్రస్తుతం లీగల్ వివాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఊర్వశి పేరు మార్మోగిపోతోంది.

# "రజినీకాంత్ 'ధర్మన్' మూవీలో శ్రీలీల కీలక పాత్ర!"

టాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ శ్రీలీలకు గత కొంత కాలంగా అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. ఆమె నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో బాక్సాఫీసు వద్ద నిరాశపరిచాయి. దీంతో అమ్మడికి వరుస అవకాశాలు కొంత వరకు తగ్గాయనే చెప్పాలి. ఇలాంటి డీలా పడిన సమయంలో శ్రీలీలకు ఒక ఊహించని బంపర్ ఆఫర్ వచ్చినట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ధర్మన్'లో శ్రీలీల ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. సాంప్రదాయ దుస్తులలో శ్రీలీల కనిపించిన వీడియో సోషల్ మీడియాలో లీకై వైరల్ కావడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది.

దర్శకుడు అశ్వత్ మారిముత్తు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ 'ధర్మన్' చిత్రాన్ని యూనివర్సల్ హీరో కమల్ హాసన్‌కు చెందిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' సంస్థ, 'టర్మరిక్ మీడియా'తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తోంది. ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టులో సీనియర్ హీరోయిన్ సిమ్రాన్, రాశి ఖన్నా, కమెడియన్ యోగి బాబు, రామ్ పోతినేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'స్కంద' చిత్రంలో ఇప్పటికే కలిసి నటించిన రామ్ పోతినేని సరసన శ్రీలీల మరోసారి ఈ ప్రాజెక్టులో జతకట్టబోతోందని ప్రచారంజరుగుతోంది. ఇక ఈ సినిమాకు ట్రెండింగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం విశేషం. ఏదేమైనా ఈ భారీ ప్రాజెక్టుతో శ్రీలీల మళ్లీ హిట్ అందుకుని తన క్రేజ్‌ను దక్కించుకుంటుందా? లేక మళ్లీ ఫ్లాప్ అందుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.



# త్రివిక్రమ్, ఎన్టీఆర్ కాంబో ఫిక్స్..

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కలయికలో ఓ ప్రాజెక్టు రాబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలకయిలో 'అరవింద సమేత' సినిమా రావడంతో ఫ్యాన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ భారీగా నెలకొన్నాయి. అయితే.. ఈ రెండో ప్రాజెక్టుపై మాత్రం అఫీషియల్ అప్డేట్ రాలేదు. కానీ రీసెంట్‌గా 'ఆదర్శ కుటుంబం' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న డైరెక్టర్ త్రివిక్రమ్ దీనిపై అధికారిక ప్రకటన ఇచ్చాడు. వెంకటేష్, శ్రీనిధి శెట్టి జంటగా, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో తెరకెక్కిన చిత్రం 'ఆదర్శకుటుంబం'. ఈ సినిమా అక్టోబర్ 9న విడుదల కాబోతుండగా.. ప్రమోషన్స్‌లో భాగంగా సుమ కనకాలతో ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రివిక్రమ్.. ఎన్టీఆర్ ప్రాజెక్టుపై స్పందించారు. ఇప్పటికే స్క్రిప్ట్ రెడీ అయిందని, ఇంకా టైటిల్ మాత్రం ఫిక్స్ కాలేదని త్రివిక్రమ్ చేసిన ఈ కామెంట్స్ ప్రజెంట్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. దీంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఎన్టీఆర్ కోసం త్రివిక్రమ్ ఓ మైథలాజికల్ కథను సిద్ధం చేశాడని, దీనికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌ను కూడా అనుకుంటున్నారని ఇప్పటికే వార్తలు వస్తున్న విషయం తెలిసిందే.

# "ఆడై సినిమాలోని ఆ రిస్క్ మళ్లీ చేయను:

తమిళ చిత్రం 'ఆడై' 2019లో విడుదలై సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీని తెలుగులో 'ఆమె'గా రిలీజ్ చేశారు. ఇందులోని ఓ కీలక సన్నివేశంలో నటించేందుకు తాను తీసుకున్న రిస్క్ గురించి నటి అమలాపాల్ తాజాగా వెల్లడించారు. ఇప్పుడు అలాంటి అవకాశం వస్తే.. కచ్చితంగా తిరస్కరిస్తానని స్పష్టం చేశారు. "ఈ సినిమాలో నటించాలంటే చాలా భయమేసింది. దర్శకుడు రత్నకుమార్ ఆ సున్నితమైన అంశాన్ని ఎలా డీల్ చేస్తారో అనిపించింది. కథ కాకుండా కేవలం ఆ బోల్డ్ అంశంపైనే దృష్టి పెడతారేమోనని భయపడ్డా. చిత్రబృందం ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవడానికి నాకు దాదాపు రెండు నెలల సమయం పట్టింది. ఈ సినిమాలో నటిస్తే నా ఇమేజ్ ఏమవుతుందోనని చాలా ఆలోచించా. ఇలాంటి పాత్రలకే నన్ను పరిమితం చేస్తా రేమో అనుకున్నా. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్‌పై పూర్తి నమ్మకం వచ్చాకే ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పా. ఆ అశ్లీల సన్నివేశం చిత్రీకరణ సమయంలో.. సెట్‌లో అతి తక్కువ మందితో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకు న్నారు" అని అమలాపాల్ గుర్తుచేసుకున్నారు. రత్నకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామిని అనే టీవీ జర్నలిస్ట్‌గా అమలాపాల్ కనిపించారు.



# దసరాకి ప్రత్యేక పోస్టర్‌తో!

కథానాయకుడు రామ్‌చరణ్, దర్శకుడు సుకుమార్ కలయికలో ఓ కొత్త చిత్రం పట్టాలెక్కనుంది. 'రంగస్థలం' లాంటి హిట్ తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉంది. ఇది అక్టోబరులో పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టుకోనున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ.. దానికి ఇంకాస్త సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే దసరా సందర్భంగా ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్ర కాన్సెప్ట్‌ని ప్రతిబింబించే ప్రీ లుక్‌లా దీన్ని డిజైన్ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. మరి ఈ పోస్టర్‌తోనే దీంట్లోని ప్రధాన తారాగణం, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపైనా స్పష్టత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రామ్‌చరణ్ ఈ సినిమా కోసం బరువు తగ్గే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబరు నుంచి చిత్రీకరణ మొదలయ్యే అవకాశముంది.

# 'ధురంధర్'కు మరోసారి

పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం సాధించిన చిత్రం 'ధురంధర్'. రెండు భాగాలుగా వచ్చిన ఈ సినిమా ఓటీటీలోనూ విశేషాదరణ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ మూవీ తాజాగా మరోసారి సెన్సార్ బోర్డు ముందుకు వెళ్లింది. సెన్సార్ బోర్డు దాదాపు 50 కట్స్‌ను సూచించింది. ఇప్పటికే విడుదలైన చిత్రం మళ్లీ సెన్సార్‌కు ఎందుకు వెళ్లిందనుకుంటున్నారా? బుల్లితెర ప్రేక్షకుల కోసం 'ధురంధర్: ది రివెంజ్'ను టెలివిజన్‌లో ప్రసారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. థియేటర్లలో విడుదలైనప్పుడు ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో టీవీలో ప్రసారం చేయాలంటే, మరోసారి సెన్సార్ బోర్డు అనుమతి తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే సినిమాను మళ్లీ సెన్సార్ చేయించారు. సినిమాను వీక్షించిన సెన్సార్ బోర్డు బుల్లితెర ప్రేక్షకులకు ఇబ్బందిగా అనిపించే దృశ్యాలను తొలగించాలని చెప్పింది. మొత్తంగా 45 50 కట్స్‌ను సూచించింది. వాటిని తొలగించిన అనంతరం 'యూ/ఏ 16+' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో సినిమా నిడివి దాదాపు 10 నిమిషాలు తగ్గినట్లు తెలుస్తోంది.





Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com